### తెలంగాణా రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు

# కామ్రేడ్ గంగుల నర్సయ్యకు జోహార్లు



సిపిఐ (ఎంఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్ అనుబంధం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు... కామ్రేడ్ గంగుల నరసయ్య (56 సంవత్సరాలు) 14-3-2024న మరణించాడు.

వ్యవసాయ వృత్తిదారులైన కష్టజీవుల కుటుంబంలో నిజామాబాద్ జిల్లా డోన్ పాల్ గ్రామంలో కామ్రేడ్ నరసయ్య జన్మించాడు. అంతరాలు లేని సమాజం కోసం పీడిత వర్గాలు పోరాట బాటన సాగాలనే లక్ష్యాన్ని చేబూని, 1990-96 కాలంలో ప్రజల మధ్య కార్యకలాపాలు సాగిస్తూ 'రహస్య జీవనం' గడిపాడు.

తదనంతరం రైతు కూలీ ఉద్యమ నిర్మాణ కార్యక్రమాలలో భాగస్వామి అయ్యాడు. ప్రజా సమస్యలపై కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాడు. నిజామాబాద్ పట్టణ పరిసరాలలో మాధవ నగర్‌ను నెలకొల్పి శ్రమజీవుల కుటుంబాలకు నిలువ నీడ కోసం నిరంతరాయంగా సమిష్టి కృషి సాగించి కాలనీ నిలబెట్టుకున్నారు. కామ్రేడ్ నరసయ్య మృతి పట్ల రైతు కూలీ సంఘం (ఆంప్ర) తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆ కామ్రేడ్‌కు జోహార్లు అర్పిస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది.

**ఎస్. ఝాన్సీ**, అధ్యక్షులు – **రైతు కూలీ సంఘం(ఆం.ప్ర)**

★★★★★